వరంగల్ | మంగళవారం |
జనవరి | 26 | 2016
సాక్షి

# తక్కువ ధరకు ఔషధాలు అందించాలి

## సెయింట్ పీటర్స్ ఫార్మసీ కాలేజీలో అంతర్జాతీయ సదస్సు





ఫార్మకో ఎకనామిక్స్ వర్క్‌బుక్‌ను ఆవిష్కరిస్తున్న అమెరికా ఫిండ్లే యూనివర్సిటీ ప్రొఫెసర్లు

హన్మకొండ : డాక్టర్లు, ఫార్మసిస్టులు, ఫార్మా కంపెనీలు.. రోగులకు తక్కువ ధరకు ఔషధాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అమెరికా సాలేం స్టేట్ యూనివర్సిటీ ఇండియా రిలేషన్‌షిప్ ప్రోగ్రాం వైస్ ప్రెసిడెంట్ ఎరిక్ కట్ఫర్‌బర్గ్ సూచించారు. హన్మకొండ విద్యానగర్‌లోని సెయింట్ పీటర్స్ ఫార్మసీ కాలేజీలో సెయింట్ పీటర్స్ కాలేజీ, రోహిణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో 'ఫార్మకో ఎకనామిక్స్' అంశంపై సోమవారం అంతర్జాతీయ సదస్సు జరిగింది. సదస్సులో ఎరిక్ కట్ఫర్‌బర్గ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతిఒక్కరూ సేవా దృక్పథంతో పనిచేయాలన్నారు. యూఎస్‌ఏ ఫుడ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్(ఎఫ్‌డీఏ) కన్సల్టెంట్ డాక్టర్ మేఘన ఆరూరు మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో గుండె సంబంధ, అంటువ్యాధులు, చర్మవ్యాధులపై దృష్టి సారించాల్సిన అవసరముందన్నారు. సెయింట్ పీటర్స్ ఫార్మసీ కాలేజీ చైర్మన్ టి.జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ రంగంపై పట్టు సాధించడానికి సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కేయూ ఫార్మసీ ప్రొఫెసర్ ఎ.రఘురామారావు మాట్లాడుతూ ఫార్మసీలో విద్యార్థినుల సంఖ్య పెరుగుతోందన్నారు. రోహిణి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఫార్మసిస్టులు, డాక్టర్లు కలిసి రోగుల ఆరోగ్య సమస్యలను గుర్తించి సకాలంలో సరైన చికిత్స, ఔషధాలు అందించాలన్నారు. సదస్సులో అమెరికాలోని ఫిండ్లే యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లు గ్రిగోరి రియార్డాన్, ఎం.చంద్రశేఖర్, మణిపాల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రదీప్ మురగుండి పాల్గొని ప్రసంగించారు. ఫార్మకో ఎకనామిక్స్ వర్క్‌బుక్‌ను అతిథులు ఆవిష్కరించారు. సదస్సులో సెయింట్ పీటర్స్ ఫార్మసీ కాలేజీ డైరెక్టర్ వీఎస్‌రావు వడ్లమూడి, ప్రిన్సిపాల్ సురేష్‌బండారి తదితరులు పాల్గొన్నారు.